సాగరమాత ఉత్సవాలకు సర్వం సిద్ధం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: కృష్ణానదీ తీరాన సాగరమాత మహోత్సవాలు ఈ నెల 7, 8, 9 తేదీల్లో నిర్వహించడానికి నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అన్ని మతాలవారు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఆలయానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు, భక్తులు వస్తుంటారు. భారతీయ సంప్రదాయ రీతిలో ఆలయం మూడు గోపురాలతో నిర్మితమైంది. ఇక్కడ ధూప, దీప, నైవేద్యాలు, తలనీలాలు సమర్పించడం వంటి హిందూ సంప్రదాయాలను ఆచరిస్తారు. 20 జపమాల స్థలాలు, ధ్యానమందిరాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. ఏటా మార్చి 7, 8, 9 తేదీల్లో ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ విచారణ గురువు పామిశెట్టి జోసఫ్‌బాలసాగర్ తెలిపారు. ఉదయం 6.30కు దివ్యబలిపూజ, 10 గంటలకు జపమాల, స్తుతి ఆరాధన, మధ్యాహ్నం అన్నదానం, 2 గంటలకు వాక్యపరిచర్య, స్వస్థతా ప్రార్థనలు జరుగుతాయన్నారు. ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బుర్రకథలు, బైబిల్ నాటకాలు వేయనున్నారు. కొప్పునూరు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాచర్ల రూరల్ సీఐ పర్యవేక్షణలో విజయపురిసౌత్ ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మాచర్ల ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

ఆలయంలో బాలయేసుతో మరియమ్మ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్
డి.నెం. 56-2-11, 3వ ఫేజ్, APIIC కాలనీ రోడ్,
జవహర్ ఆటో నగర్, విజయవాడ - 520 007.
E-mail: procurement.apmarkfed@gmail.com
Webpage: https://apmarkfed.ap.gov.in//

షార్ట్ టెండర్ ప్రకటన

HDBRG పొగాకు బై-ప్రొడక్ట్స్ (NR Stem & NR Scrap) ను e-Auction platform ద్వారా విక్రయము చేయుటకు ప్రకటన

ఏ.పి. మార్క్‌ఫెడ్ వారు కొనుగోలు చేసిన HDBRG పొగాకును Tobacco Threshing Factories లో ప్రాసెసింగ్ చేసినప్పుడు వచ్చే పొగాకు బై-ప్రొడక్ట్స్ ను (NR కాడ & NR చూర్ణ) కొనుగోలు చేయుటకు ఆసక్తి కలవారు e-Auction Platform లో పాల్గొనవలెను. ఈ ఆక్షన్ 16.03.2026 వ తేదీ నుండి మొదలగును. RFP కొరకు https://apmarkfed.ap.gov.in// మరియు www.neml.in యొక్క వెబ్‌సైట్‌ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం.లు: 9866012690 / 9962059599. సం/- మేనేజింగ్ డైరెక్టర్

ఆహారం, జీవన విధానాలపై అవగాహన

నకరికల్లు, న్యూస్‌టుడే: ప్రతి నెలా మొదటి గురువారం నిర్వహిస్తున్న స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమాన్ని నకరికల్లు మండలం కండ్లగుంట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆరోగ్య దర్శిని కార్యక్రమానికి కండ్లగుంట గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన ఉందన్నారు. వైద్య, ఆరోగ్య, స్త్రీశిశు సంక్షేమం, విద్య, పంచాయతీ రాజ్ శాఖల క్షేత్రస్థాయి సిబ్బంది, గ్రామ స్థులతో సమావేశం నిర్వహించి ఆరోగ్యకరమైన ఆహారం, జీవన విధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో గ్రామభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, సమస్యలు పరిష్కరించేలా పెద్దలు, అధికారులు పనిచేస్తారని తెలిపారు. మండలంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎంపీపీ, సర్పంచి, ఎంపీడీవో కాశయ్య, అధికారులు పాల్గొన్నారు.

స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శినిలో కలెక్టర్ కృతికాశుక్లా, అధికారులు

అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు వేయాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మహిళల పట్ల వివక్ష తొలగించి వారికి హక్కుల పట్ల అవగాహన కల్పించడం అవసరమని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. కలెక్టరేట్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా హక్కుల వారోత్సవాల సందర్భంగా గురువారం గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈనెల 8వ తేదీ వరకు అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని కలెక్టర్ అన్నారు. అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ, ప్రోత్సాహం గురించి తెలియజేయాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి, సంస్థ కోఆర్డినేటరు తోట సాంబయ్య, కోటిరత్నం పాల్గొన్నారు.

శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము,
నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

బహిరంగ ప్రకటన తేది: 05-03-2026

ఇందుమూలముగా పల్నాడు జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ వారికి ఆర్ఎఫ్ బ్లాక్-2, కంపార్ట్‌మెంట్ నెం. 52(బి), తంగేడుమల్లి బీట్, వినుకొండ ఈస్ట్ సెక్షన్, వినుకొండ రేంజ్ ఆఫ్ పల్నాడు డివిజన్లో ఉన్న 0.27 హెక్టార్ల అటవీ భూమిని శ్రీ స్వామివారి పుట్ట నుండి శ్రీ పాత కోటయ్యస్వామి గుడి వరకు మెట్ల మార్గము నిర్మాణమునకు మళ్లింపు మొదటి దశ అనుమతి ఇవ్వబడినది. ఇందుకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పర్యావరణం, అడవులు, శాస్త్ర మరియు సాంకేతికత (సెక్షన్-2) శాఖ వారి మెమో నెం. 792/సెక్షన్-2/2024/2410779, తేది: 04-04-2025 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ వారి ఆర్.సి.నెం. ఇఎఫ్ఎస్02-15041/26/2021-ఎఫ్‌సిఎ యస్ఇసి-పిసిసిఎఫ్/ఎఫ్‌సిఎ-3, తేది: 27-03-2025 గా ఉన్నది. తదుపరి వివరముల కోసం అటవీ మంత్రిత్వశాఖ వెబ్‌సైట్ **http://parivesh.nic.in** చూడగలరు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు అన్నారు. మండలంలోని లింగంగుంట్లలో గురువారం జరిగిన స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శిని కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తయారు చేసుకునే ఆహారంతోనే మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. బడికి వెళ్లకుండా ఉన్న పిల్లల వివరాలు సేకరించి తనకు తెలియజేస్తే సాయంత్రం వేళల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నపిల్లల్లో రక్తహీనత అధికంగా ఉంటుందని, దానిని అధిగమించేందుకు అవసరమైన ఆహారం గురించి వైద్యసిబ్బంది ప్రజలకు తెలియజేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరగకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం మెడికల్ స్టాల్, అంగన్‌వాడీలు తయారు చేసిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి హరికుమారి, ఆరోగ్య సిబ్బంది, తెదేపా నాయకుడు పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు

అక్షరాంధ్రను విజయవంతం చేయాలి

శావల్యాపురం, న్యూస్‌టుడే : ఈనెల 15న నిర్వహించే అక్షరాంధ్ర తుది పరీక్షకు వయోజనులను సన్నద్ధం చేయాలని ఉపాధి హామీ పీడీ పి.సిద్దలింగమూర్తి అన్నారు. ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు, సచివాలయ సిబ్బందితో శావల్యాపురం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు, వెలుగు యానిమేటర్లు తమ పరిధిలోని వయోజనులకు రోజూ క్రమం తప్పకుండా రాత్రి పూట తరగతులు నిర్వహించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వీబీ జీరామ్‌జీ పథకంపై గ్రామాల్లోని కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి కొత్త పథకం అమల్లోకి వస్తుందని, ప్రస్తుత పథకంలో 100 రోజులకు చేరువలో ఉన్న కుటుంబాలు పనిదినాలు పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. ఇప్పటికీ మిగిలిన పాత పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖచిత్రం ఆధారంగా ఈకేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే డిమాండ్ పెట్టాలని, రోజుకు రెండు సార్లు ఫొటో తప్పనిసరి అన్నారు. ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య, ఎంఈవో మద్దిగుంట సాంబశివరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ సిద్దలింగమూర్తి

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

నరసరావుపేట బ్రాంచ్
డి.నెం.9-9-25, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601.
ఫోన్ : 08647-220576, Mail: narasa@bankofbaroda.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన

అనుబంధం-4-ఎ (రూల్స్ 8(6) & 9(1) చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్థి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క సదరు మొత్తములు వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" "ఏదైతే ఉన్నదో అదే"** మరియు **"ప్రశ్నించుటకు వీలులేని"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీతలు/హామీదారులు/ తనఖావుంచబడిని ఆస్తులు/ బకాయి మొత్తం / రిజర్వు ధర/ ఈ-వేలం తేది మరియు సమయం మరియు **ధరావత్తు, బిడ్ పెంపుదల మొ॥ వివరములు దిగువ తెలుపబడినవి.**

ఋణగ్రహీత(లు)/ సహ ఋణగ్రహీతలు/ హామీదారు(లు) /తనఖాదారు(లు) యొక్క చట్టబద్ధమైన వారసుల పేరు మరియు చిరునామా	స్థిరాస్థి వివరములు తెలిసిన ఋణభారములు ఏమైన ఉంటే	బకాయి మొత్తం	ఈ-వేలం తేది & సమయం	రిజర్వు ధర ధరావత్తు బిడ్ పెంపుదల	స్వాధీనత యొక్కస్థితి	ఆస్థి తనిఖీ తేది & సమయం
ఋణగ్రహీత యొక్క చట్టబద్ధమైన వారసులు : 1) **శ్రీమతి రామిశెట్టి వెంకట లక్ష్మి (చట్టబద్ధమైన వారసురాలు), భర్త : లేటు శ్రీ రామిశెట్టి బొల్లయ్య,** డి.నెం.13-1-1/ఎ, ఫ్లాట్ నెం.502 లేదా యఫ్2, 4వ అంతస్థు, శ్రీనివాస టవర్స్, 60 అడుగుల రోడ్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601, పల్నాడు జిల్లా, 2) **కుమారి రామిశెట్టి వి.యస్.యల్.ఇ.హెచ్.ఆర్. తేజశ్విని(చట్టబద్ధమైన వారసురాలు), తండ్రి : లేటు శ్రీ రామిశెట్టి బొల్లయ్య,** డి.నెం.13-1-1/ఎ, ఫ్లాట్ నెం.502 లేదా యఫ్2, 4వ అంతస్థు, శ్రీనివాస టవర్స్, 60 అడుగుల రోడ్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601, పల్నాడు జిల్లా, 3) **కుమారి రామిశెట్టి ధరణి (చట్టబద్ధమైన వారసురాలు), తండ్రి : లేటు శ్రీ రామిశెట్టి బొల్లయ్య,** డి.నెం.13-1-1/ఎ, ఫ్లాట్ నెం.502 లేదా యఫ్2, 4వ అంతస్థు, శ్రీనివాస టవర్స్, 60 అడుగుల రోడ్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601, పల్నాడు జిల్లా, సహ ఋణగ్రహీత : **శ్రీమతి రామిశెట్టి వెంకట లక్ష్మి, భర్త : లేటు శ్రీ రామిశెట్టి బొల్లయ్య,** డి.నెం.13-1-1/ఎ, ఫ్లాట్ నెం.502 లేదా యఫ్2, 4వ అంతస్థు, శ్రీనివాస టవర్స్, 60 అడుగుల రోడ్, ప్రకాష్ నగర్, నరసరావుపేట-522601, పల్నాడు జిల్లా.	**గుంటూరు జిల్లా (ప్రస్తుతం పల్నాడు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్ జిల్లా, నరసరావుపేట మునిసిపల్ ఏరియాకు సంబంధించిన యావదాస్తి.** షెడ్యూలు-ఎ : ప్రకాష్ నగర్, 60 అడుగుల రోడ్, పాత డోరు నెం.12-13-160, ప్రస్తుతం డోరు నెం.13-1-1/ఎ, మునిసిపల్ పాత వార్డు నెం.3, కొత్త వార్డు నెం.10, ప్రస్తుతం వార్డు నెం.4, పాత సర్వే నెం.315/ఎ లోని ఎ.9.80 సెంట్ల విస్తీర్ణము, పాత అసెస్‌మెంట్ నెం.488, కొత్త అసెస్‌మెంట్ నెం.1024022078, టి.యస్.నెం.1553/6, బ్లాక్ నెం.2/26 లోని 298.66 చ॥గ॥లు లేదా 249.67 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ముదియాల ఆదిలక్ష్మి యొక్క ఆస్తి -84'-00" అ॥, **పడమర :** కొండవీటి ఏకాంబరం మరియు చీమల లక్ష్మమ్మ యొక్క ఆస్తి - 84'-00" అ॥; **ఉత్తరం :** 20 అ॥ల వెడల్పుగల మునిసిపల్ రోడ్డు, **దక్షిణం :** చందలూరి నాగయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి -32'-00".	ది.30.06.2022 నాటికి రూ. **26,47,621.88** (అక్షరాల ఇరవై ఆరు లక్షల నలభై ఏడు వేల ఆరు వందల ఇరవైఒక్క రూపాయలు మరియు పైసలు ఎనభైఎనిమిది మాత్రమే) ప్లస్ తేది.01-07-2022 నుండి వడ్డీ మరియు చెల్లించేనాటికి అయ్యే ఇతర ఖర్చులు మొ॥నవి.	**24-03-2026 మ॥ 2.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు**	రిజర్వు ధర రూ. **17,93,700/-** ధరావత్తు రూ. **1,79,370/-** బిడ్ పెంపుదల రూ. **20,000/-**	భౌతిక స్వాధీనము ఇతర వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.	**16-03-2026 నుండి 23-03-2026 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు (ముందస్తు అనుమతితో మాత్రమే)**

షెడ్యూలు-బి: 298.66 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలములో నిర్మించిన **"శ్రీనివాస టవర్స్"** నందు 1510 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలుపుకొని) ప్లింత్ ఏరియా గల 4వ అంతస్థులోని ఫ్లాట్ నెం.502 లేదా ఎఫ్-2కు సంబంధించిన అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 29.866 చ॥గ॥లకు సమానమైన 24.96 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము మరియు లిఫ్ట్, **పడమర:** గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము, **ఉత్తరం:** గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము. పై హద్దుల మధ్య 1510 చ॥అ॥లు (ఉమ్మడి ఏరియా కలుపుకొని).

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://www.bankofbaroda.bank/e-auction.htm మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : https://Baanknet.com లింకును చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని ఫోన్ : 08647-220576, మొబైల్ నెం.: 8977513909 నందు సంప్రదించగలరు.

ప్రదేశం : నరసరావుపేట, తేది : **05-03-2026**
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

కనులపండువగా రుద్ర కోటేశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠ

రూ.2.5 కోట్లతో నూతన ఆలయ నిర్మాణం

ప్రతిష్ఠ పూజల్లో డాక్టర్ మేఘన, పక్కన నాయుడు రమేష్ దంపతులు

కావూరు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలం కావూరులో రూ.2.5 కోట్లతో నిర్మించిన ఆలయంలో రుద్రాణి సమేత రుద్ర కోటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఉదయం 9.42 గంటలకు కనులపండువగా నిర్వహించారు. ప్రధాన ఆలయంతో పాటు ప్రాంగణంలో ధ్వజస్తంభ ఏర్పాటు, విఘ్నేశ్వరుడు, రుద్రాణి అమ్మవారు, వీరభద్రుడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నందీశ్వరుడు, మేధా దక్షిణామూర్తి, శిఖర ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. కోటప్పకొండ ప్రధాన అర్చకుడు కొండకావూరి గురుకుల్ పర్యవేక్షణలో అఘోర శివాచార్య కొండకావూరి సీతారామప్రసాద్ నేతృత్వంలో కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సతీమణి డాక్టర్ లావు మేఘన, శాసన మండలి సభ్యుడు మర్రి రాజశేఖర్, లలితమ్మ దంపతులు, పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నాయుడు రమేష్, కార్యదర్శి మద్దాలి అశోక్, కోశాధికారి సాంబశివరావు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పాలువాయిలో డయేరియా బాధితులు

రెంటచింతల: పాలువాయి ఎస్సీ కాలనీవాసులు మూడు రోజులుగా డయేరియాతో బాధపడుతున్నారు. కాలనీలో అధిక మంది మిర్చి కోతలకు పొలాలకు వెళుతున్నారు. ఎండలు, వేడెక్కిన నీళ్లు తాగడం వల్ల వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడుతున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. రాయపాటి రోశమ్మ, కటికల చినతల్లి మూడు రోజులుగా మాచర్ల, నరసరావుపేట ప్రైవేటు వైద్యశాల్లో చికిత్స పొందుతున్నారు. మూడు రోజుల్లో 15మంది ఆసుపత్రులకు వెళ్లినట్లు స్థానికుడు భగవాన్‌దాస్ తెలిపారు. దీనిపై రెంటచింతల పీహెచ్‌సీ వైద్యుడు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం ఎస్సీ కాలనీలో శిబిరం నిర్వహిస్తామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కాలనీలో నీటి నమూనాలు సేకరించారు. పారిశుద్ధ్య పనులు చేయిస్తామని పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి తెలిపారు.

వైకాపా హయాంలో పీపీల నియామకాల్లో అవకతవకలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వ హయాంలో జిల్లా న్యాయస్థానాల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఆరోపించారు. శాసనమండలిలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. 2019-24 మధ్య జిల్లా న్యాయస్థానాల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాలు చట్టవిరుద్ధంగా, నిబంధనలు అతిక్రమించి చేశారన్నారు. ఇలా అక్రమ మార్గాల్లో నియమితులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు, నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన జీతభత్యాల విషయంలో రికవరీకి ఏం నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. దీంతో పాటు గత ప్రభుత్వంలో అదనపు అడ్వకేట్ జనరల్‌గా పనిచేసిన వ్యక్తి వచ్చి కింద కోర్టులో కూడా ప్రభుత్వం తరపున వాదించి ఆయన సేవలను వినియోగించారు. ఆ సేవలు ఉచితంగా అందించారా..? నగదు ఏమైనా తీసుకున్నారా.., ఏసీబీ కేసుల్లోనూ ఆయన గతంలో వాదించారని గుర్తుచేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆ కోర్టులో ఉన్నప్పుడు నిబంధనలకు విరుద్ధంగా వీరందరినీ నియమించి వారికి భత్యం ఇవ్వాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో తెలియజేయాలని కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజశేఖర్

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

నో పెట్టుబడి. మీ పని/ ఉద్యోగం చేసుకుంటూ ఖాళీ సమయంలో మా వెంచర్స్‌లో ప్లాట్స్ సేల్స్ చేయుచూ లక్షల్లో సంపాదించుకునే గొప్ప అవకాశం. ✆ 83175 28192

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుటలేదు

సయ్యద్ అక్తరున్నీసా
W/o. కరీం (లేటు)
D.No. 15-6-52, 3వ లైను, రెడ్లబజార్, ఓల్డ్ గుంటూరు, గుంటూరు

వయస్సు: 56 సం॥లు, పై ఫోటోలోని ఆమె మా తల్లి గారు ది. 25-10-24 నుండి కనబడుట లేదు. ఆమె ఆరోగ్యం కూడా నిలకడగా లేదు. ఆచూకీ తెలిపిన వారు క్రింది ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు. తగిన పారితోషికము ఇవ్వబడును.
☎ 91603 51256 & 70757 19616

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

నరసరావుపేటలో కలెక్టర్, SPగార్ల ఆఫీసులవెనుక కాలువప్రక్కన వెంకటాద్రినగర్‌లో 7సెంట్లు (33 1/2X90) ఇండ్లమధ్యలో స్థలం అమ్మబడును. 9490342266.

EENADU Classifieds

PLOT FOR SALE

GENERAL

Guntur Pandaripuram, 6/3, D.No. 5-78-31/2, Asst. No. 1021018076, 477 Sq.Yds. Open Plot for Sale. Cont: 9848865098, 9948226336.

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

TO LET

COMMERCIAL

గుంటూరు, లక్ష్మీపురం 3వ లైనులో కమర్షియల్ బిల్డింగ్-2 ఫ్లోర్స్ - ఈచ్ ఫ్లోర్ - 1740 Sft, బ్యాంక్స్ / సాఫ్ట్‌వేర్ / కార్పొరేట్ ఆఫీసు / షోరూమ్స్ అద్దెకు ✆ 98499 00303.

JOBS

Wanted Jr.Accountant, Q:B.Com, Exp: 2Yrs with Tally Prime and GST working knowledge, SBA & Co, 98480 18386.

Walk-In Interviews for sales relationship managers Fresher/Exp Jayalakshmi Nexa Auto Nagar Guntur, WhatsApp: 9100787054.

Vacancies for candidates with Experience in Auto-CAD&Solid Works for a manufacturing Company at Hyderabad. 9063183834.

Wanted Male Transport Incharges Qualification any Degree, Age limit:30 to 45 years, Salary upto:20,000/-. Eligibility having experience in any Educational organisation will be preferable, Note: Must have valid LMV License & Good Knowledge about auto Gear & Manual gear. Working location: Master Minds College, Guntur. Contact: 89784 80430.

Wanted Project Research Scientist, Grade I & II at SIBAR Institute of Dental Sciences, Guntur under ICMR funded Project. Qualification: MDS, B.Tech/M.Tech (CSE or IT) For more information, visit: www.sids.ac.in Interested candidates can email their detailed CV to info@sids.ac.in before 13/3/2026

గుంటూరులోని ప్రముఖ యాడెజన్సీ నందు పనిచేయుటకు ఫోటోషాప్, కొర్లడ్రా డిజైనర్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత సం॥ 99666 96993.

TATA **కంపెనీలో** లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీము లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం+ఫారిన్ ట్రిప్స్ కలవు. 94908 66938.

గుంటూరులోని ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Age: 18-36Yrs. ✆ 89777 96932.

గుంటూరు సిటీలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. 81858 26270, 82478 14976.

రాజధాని రాయల్ భూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎంప్లాయీస్ కావలెను. 10th పాస్ / ఫెయిల్, జీతం: 13000 to 60000 & ఇన్సెంటివ్. ✆ 70137 05436.

ప్రముఖ Phonepe నందు గుంటూరులో ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. జీ: 20k + ఇన్సెంటివ్స్, అ: ఇంటర్ ఆపైన. వయసు: 18-36. స్మార్ట్ ఫోన్, బైక్ మస్ట్. 96864 68649.

కేర్ టేకర్స్-4(M/F) కావలెను. నర్సింగ్ కోర్స్ చేసిన వారికి, పేషెంట్‌కేర్ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీ:15to20,000/- ✆ 95538 14011, తెనాలి.

గాయత్రి అకాడమీ, లక్ష్మీపురం నందు పనిచేయుటకు ఆఫీస్ వర్కర్స్ & టెలీకాలర్స్, వార్డెన్స్, కంప్యూటర్ అసిస్టెంట్ కావలెను. జీ: 12k-15k, ✆ 94937 24948.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- to 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22 సం||ల నుండి 40 సం||లు ఉండవలెను. వివరములకు ✆ 89784 80435.

అనుభవం గల సేల్స్‌మెన్ కావలెను. మమత మెడికల్స్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, గుంటూరు. 98494 78518, 98851 82923.

గుంటూరు, బ్రాడీపేట 4/18 లో ఉమెన్స్ షాపీలో పనిచేయుటకు అనుభవం కల్గిన సేల్స్ గర్ల్స్ కావలెను. T:9-30AM-8.30PM. జీ|| 8k-10k. ✆ 9502949743.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10,000/- నుండి 13,000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||లపైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ✆ 91000 24059.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీ: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ to పి.జి వరకు, వయస్సు:22 సం||ల నుండి 45 సం||ల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి ✆ 89784 80429.

ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు రెస్టారెంట్ ఆర్డర్ టేకర్స్, కట్టర్స్, సెక్యూరిటీ, టైమ్ ఆఫీస్, స్టాల్ & కిచెన్ అసిస్టెంట్స్, కెప్టెన్స్, రెస్టారెంట్ బాయ్స్ & డ్రైవర్స్ కావలెను. అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 4/1, అరండల్‌పేట, గుంటూరు. 99490 77525.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో, జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

రాజశేఖర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరులో పనిచేయుటకు 1) ల్యాబ్ టెక్నీషియన్స్, 2) OT టెక్నీషియన్స్ 3) నర్సింగ్ స్టాఫ్ 4) రిసెప్షనిస్ట్ కావలెను. 94907 93946, 83749 99059.

SHOలో పనిచేయుటకు MLT / DMLT / BSc MLT / ANM / GNM చేసిన వారు కావలెను. శాలరీ-10వేలు. 8 గంటల డ్యూటీ సంప్ర. SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. 98483 91212.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

నూనె, పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలోని నూనె మిల్లుల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆహార నాణ్యత, భద్రత విభాగం అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్, ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్ బరంపేటలోని ఓ ఆయిల్ మిల్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 800 లీటర్ల లూజు పామాయిల్ ట్యాంకును గుర్తించి శాంపిల్ సేకరించారు. పలు కంపెనీల నూనెల శాంపిళ్లు సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. అనంతరం రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో కల్తీ పాలు విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. పాలల్లో ఎలాంటి కల్తీ లేదని గుర్తించామన్నారు. అయినా పాలు శాంపిల్ సేకరించామని, ల్యాబ్‌కు పంపి నివేదిక వచ్చాక కల్తీవని తేలితే చర్యలు తీసుకుంటామని వారు చెప్పారు. సేకరించిన శాంపిల్స్‌ను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. నూనె, పాలు తదితర తినుబండారాలు కల్తీ చేసినా, కల్తీ చేసినవి అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నూనె ప్యాకెట్లు పరిశీలిస్తున్న విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్

దేవతామూర్తులను తాకిన సూర్య కిరణాలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : పట్టణంలోని అచ్చంపేట రోడ్డులోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయంలోని అన్నపూర్ణాదేవి, ఆంజనేయస్వామి విగ్రహాలను గురువారం సూర్య కిరణాలు తాకాయి. భక్తులు దేవతామూర్తులకు పూజలు నిర్వహించారు.

శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి

శ్రీఆంజనేయస్వామి

చికిత్స పొందుతూ వివాహిత మృతి

కట్టుబడివారిపాలెం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : బలవన్మరణానికి యత్నించిన వివాహిత చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ తెలిపిన మేరకు వివరాలు.. చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన మక్కె తిరుమల (28)ను తరచూ అనుమానిస్తూ ఆమె భర్త వేధింపులకు గురిచేసేవాడు. దీంతో మనస్తాపం చెంది గత నెల 28న శీతల పానీయంలో ఎలుకల పేస్టు కలుపుకొని తాగింది. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె తల్లి శివపార్వతి ఫిర్యాదు మేరకు భర్త వీరాంజనేయులుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

రైలు నుంచి జారి పడి వృద్ధుడు..

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): సాతులూరు- నుదురుపాడు రైల్వేస్టేషన్ల మధ్య గుర్తు తెలియని వృద్ధుడు రైలు నుంచి జారిపడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై రాజమోహనరావు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 70 ఏళ్లు ఉండొచ్చని కాషాయ రంగు దుస్తులు ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని నరసరావుపేట ఏరియా వైద్యశాల మార్చురీలో ఉంచామని, తెలిపారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, రిటైల్ ధర - 177, చికెన్ విత్‌స్కిన్ - 257, చికెన్ స్కిన్‌లెస్ - 292.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

వేద పాఠశాల డైరెక్టర్ మృతికి నివాళి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట ఏఎంజీ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ జాన్‌డేవిడ్ కుమార్తె, వేద పాఠశాల డైరెక్టర్ పెర్సీ స్వరూప శ్రీగిరి (62) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆమె పార్థివదేహాన్ని విశ్వనాథ్ థియేటర్ సెంటర్‌లోని నిరీక్షణ ప్రార్థన మందిరంలో గురువారం ఉంచారు. ఆమె భౌతికకాయాన్ని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మాజీ మంత్రి విడదల రజిని, పురపాలక ఛైర్మన్ ఎస్‌కే రఫాని, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ల జయమ్మ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.రాధాకృష్ణ, లోక్‌సత్తా నాయకుడు మాదాసు భానుప్రసాద్, తెదేపా నాయకులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు, వైద్యులు, పట్టణ ప్రముఖులు సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పెర్సీ స్వరూప శ్రీగిరి (పాత చిత్రం)

శనగ దిగుబడులు పరిశీలన

నరసరావుపేట సెంట్రల్,, న్యూస్‌టుడే: మండలంలోని జొన్నలగడ్డలో శనగ పంట కోత తీరు, దిగుబడులను కేంద్ర ప్రభుత్వ గణాంక అధికారి వాసిరెడ్డి రాజశేఖర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల దిగుమతి ప్రాధాన్యం తెలుసుకునేందుకు ఈ పంట కోత ప్రయోగాలు ఉపయోగపడతాయని చెప్పారు. శనగ పంట దిగుబడులు ఎలా ఉన్నాయని అక్కడి రైతులను అడగ్గా ఆశాజనకంగానే ఉన్నాయని, ఎకరానికి 8 నుంచి 9 క్వింటాళ్లు వస్తున్నాయన్నారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ఏవో శివలలిత, ఏఈవో బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



పంటను పరిశీలిస్తున్న రాజశేఖర్ తదితరులు

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

కార్మికులు భద్రత చర్యలు పాటించాలి

యడ్లపాడు, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రగతిలో కార్మికుల భద్రత అత్యంత ముఖ్యమైన అంశమని తిరుమల కాటన్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్ లిమిటెడ్ కంపెనీ ఛైర్మన్ పెరవలి రాఘవరావు అన్నారు. జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా మండలంలో తిమ్మాపురంలోని పరిశ్రమలో గురువారం నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పని ప్రదేశంలో శుభ్రత, క్రమశిక్షణ పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చన్నారు. నరసరావుపేట కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ షేక్ ఎం.సుభానీ మాట్లాడుతూ కార్మికుల పని ప్రదేశంలో వ్యక్తిగత రక్షణ పరికరాలు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహించిన శిబిరంలో 42 మంది రక్తదానం చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589